క్లుప్తంగా

ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు


దండేపల్లి: పూజల్లో స్థానికులు

దండేపల్లి: ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంతో పాటు, మండలంలోని నె ల్కివెంకటాపూర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, యువకులు పాల్గొన్నారు.

బాలల సంస్కార్ కేంద్రం ప్రారంభం


చిన్నారులతో ఆటలు ఆడిస్తున్న నిర్వాహకులు

దండేపల్లి: స్థానిక కోదండ రామాలయంలో బాలల సంస్కార్ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. బాలలకు సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రాచీన ఆట లను గురించి వివరించేందుకు ప్రతి ఆదివారం ఇక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కెమిస్ట్రీ సబ్జెక్టులో పీజీలో 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పీహెచ్‌డీ లేని పక్షంలో నెట్ అర్హతను పరిగణలోకి తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అర్హతలు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తగిన ధృవీకరణ పత్రాలతో ఈ నెల 16వ తేదీ సాయంత్రం 4గంటల వరకు డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

జన్నారం: మండలంలోని టీజీ పల్లికి చెందిన షేక్ మజార్ శనివారం లక్సెట్టిపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా ఫోన్ పోయింది. చింతగూడ గ్రామానికి చెందిన ఎరుగట్ల వెంకటేశ్‌కు మహ్మదబాద్ వాగు వద్ద ఫోన్ దొరికింది. ఆదివారం ఆ ఫోన్‌ను వెంకటేశ్ నిజాయితీగా పోలీస్ స్టేషన్‌లో అందించాడు. నిజాయితీగా వ్యవహరించిన వెంకటేశ్‌ను ఎస్సై అభినందించారు.

మూడు తరాల అపూర్వ కలయిక


ఉమ్మడి కుటుంబం

నెన్నెల: బిజీబిజీ లైఫ్ నేటి తరానికి పిల్లలు, పెద్దలు ఫంక్షన్‌లు అంటేనే రావడానికి తీరిక ఉండదు. సామాజిక మాధ్యమాల్లోనే ఎక్కువ కాలం గడిపే ఈ రోజుల్లో నలుగురు కలిసి ఓ ఇంట్లో ఉండటమే గగనంగా మారింది. పాత సినిమాల్లో మాత్రమే కనిపించే ఉమ్మడి కుటుంబాల మాదుర్యాన్ని నెన్నెలలో ఓ కుటుంబం నిజం చేసింది. దసరా పండుగ వేళ మూడు తరాల బంధువులంతా ఒకే చోట చేరి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. పిల్లలు, పెద్దలు ఇలా మూడు తరాలకు చెందిన వారంతా సొంత ఊరిలో పండుగ ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆటపాటలతో సరదాగా సందడి చేశారు. మండల కేంద్రంలోని రత్న మొండక్క కుటుంబానికి చెందిన మూడు తరాల కుటుంబ సభ్యులందరిని దసరా పండుగ ఏకం చేసింది. 50మంది వారసులంతా ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. ఉద్యోగరీత్యా వ్యాపార రీత్య ఎక్కడెక్కడో స్థిరపడినవారంతా పిల్లపాపలతో సహా దసరా పండుగ రోజు ఒకే చోట కలుసుకోవాలనేది వీరి ఆకాంక్ష. కోరికకు తగ్గట్టు అందరూ శనివారం దసరాకు ఒకే చోట కలుసుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఊరూరా దసరా


భీమారం: జమ్మి కోసం ఊరేగింపుగా వెళ్తున్న ప్రజలు


దండేపల్లి: గూడెం ఆలయంలో శమీపూజ


బెల్లంపల్లిరూరల్: చంద్రవెల్లిలో పూజలు


వేమనపల్లి: పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


జన్నారం: శమీచెట్టుకు పూజలు


గుడిపేటలో దహనమవుతున్న రావణాసుర పటం


రామకృష్ణాపూర్: ఆర్కేపీ సీహెచ్‌పీలో రావణదహనం వద్ద భక్తులు


మందమర్రిరూరల్: దహనమవుతున్న సప్తవ్యసనాల దిష్టిబొమ్మ


గుడిపేట గోవింద క్షేత్రంలో శమీ పూజ


శ్రీరాంపూర్: ఆర్కే 6 గనిపై జమ్మిపూజలో జీఎం


చెన్నూర్: జమ్మిచెట్టుకు పూజలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దసరా పర్వదిన వేడుకల్లో ప్రధాన ఘట్టమైన జమ్మిచెట్టు వద్దకు వెళ్లి ప్రజలు ఆకులు సేకరించి కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులకు అందజేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లలో ఆయుధ పూజ నిర్వహించారు. వాహనదారులు వాహనాలకు పూజలు చేశారు. పలుచోట్ల రావణదహనం కార్యక్రమాలు జరిగాయి. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

- బెల్లంపల్లి సింగరేణి తిలక్ స్టేడియంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చారు. చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆయన భార్య రమ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాణంవేసి రావణుడి ప్రతిమకు ఎమ్మెల్యే నిప్పంటించారు. క్యాంపు కార్యాలయంలో జమ్మి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.
- జైపూర్ పోలీస్‌స్టేషన్లో ఏసీపీ వెంకటేశ్వర్లు ఆయుధపూజ నిర్వహించారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఇందారం, జైపూర్ గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలకు దసరా శుభాకంక్షలు తెలిపారు.
- గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో ఆయుధ కారాగారంలో ఉన్న ఆయుధాలతో పాటు పోలీస్ వాహనాలకు కమాండెంట్ వెంకటరాములు–పద్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గోవింద క్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన దసర సంబురాల్లో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేసి శమీ ఆకులతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
- శ్రీరాంపూర్ ఆర్కే 6 గనిపై జరిగిన వేడుకల్లో జీఎం సంజీవరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు.
- కుటుంబ సభ్యులను గనులపైకి తీసుకువచ్చి గనుల్లో ఎలా పని చేస్తారో కార్మికులు వారికి వివరించారు. అన్ని గనులపై వేడుకలు జరగ్గా అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.
- మందమర్రి సింగరేణి హైస్కూల్ మైదానంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సప్తవ్యసనాల దిష్టిబొమ్మ వద కార్యక్రమానికి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులతో పాటు ఏరియా జీఎం దేవేందర్ దంపతులు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు హాజరయ్యారు. అనంతరం భక్తజనం సందోహం మధ్య దిష్టి బొమ్మను దహనం చేశారు.
- తాండూర్ మాదారం టౌన్‌షిప్‌లో బెల్లంపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ దంపతులు శమీపూజ చేశారు.


తాండూర్: మాదారంలో శమీపూజ చేస్తున్న జీఎం


మంచిర్యాలక్రైం: ఆయుధపూజ చేస్తున్న పోలీసులు


కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ


శమీపూజలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు


లక్సెట్టిపేట: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ


రాజీవ్‌చౌక్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

గంగమ్మ ఒడికి దుర్గమ్మ..!

- ముగిసిన దేవీ నవరాత్రులు
- డప్పుచప్పుళ్లు, కోలాటం మధ్య వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర
- వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేసిన భక్తులు

జన్నారం/మంచిర్యాలఅర్బన్/బెల్లంపల్లిరూరల్/వేమనపల్లి/భీమిని/దండేపల్లి/చెన్నూర్/రామకృష్ణాపూర్/నస్పూర్/జైపూర్/కోటపల్లి/మందమర్రిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. తొమ్మిది రోజులుగా పూజలందుకున్న దుర్గాదేవికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అమ్మవారికి అలంకరించిన చీరలు, కలశాలు వేలం నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మహిళలు, యువతులు, చిన్నారులతో పాటు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు ఆడుతూ డప్పుసప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ అమ్మవారికి వీడ్కోలు పలికారు. అనంతరం సమీప చెరువులు, వాగులు, గోదావరిలో దుర్గమ్మా వెళ్లిరావమ్మా అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.


శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు


అమ్మవారికి సింధూరం పెడుతున్న మహిళ


రాళ్లపేట్ రోడ్ నంబర్ - 1లో దుర్గామాత శోభాయాత్ర


వేమనపల్లిలో శోభాయాత్ర


జన్నారం: కవ్వాల్‌లో శోభాయాత్రలో భక్తులు


కన్నెపల్లి మండలంలోని రెబ్బెనలో శోభాయాత్ర


మందమర్రిరూరల్: కోలాటం ఆడుతున్న మహిళలు


జైపూర్:కోలాటం ఆడుతున్న మహిళలు


చెన్నూర్: దుర్గామాత శోభాయాత్ర


నస్పూర్‌లో...


మంచిర్యాలరూరల్(హాజీపూర్): నంనూర్‌లో...


దండేపల్లిలో...

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

చెన్నూర్: మున్సిపాలిటీలోని 16వ వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డీఎంఎఫ్‌టీ నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యేను కాలనీ ప్రజలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస్, సుశీల్‌కుమార్, చెన్న సూర్యనారాయణ, పాతర్ల నాగరాజు, కొంపల్లి బానేశ్, ఈర్ల నారాయణ పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటలో శనివారం సీసీరోడ్డు, డ్రెయినేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భైరి రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


చెన్నూర్: ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కాలనీ ప్రజలు

కొనసాగిన బతుకమ్మ వేడుకలు


చెన్నూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కిష్టంపేటలో బ్యాంకు కాలనీలో...

చెన్నూర్/చెన్నూర్‌రూరల్/మందమర్రిరూరల్: బతుకమ్మ వేడుకలు కొనసాగుతున్నాయి. చెన్నూర్ మున్సిపాలిటీలోని బేతాళవాడ, నడిమిగూడెం, దుబ్బాగూడెం కాలనీలకు చెందిన మహిళలు శనివారం రాత్రి ప్రారంభించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం రెండోరోజు కొనసాగాయి. చెన్నూర్‌రూరల్ మండలంలోని కిష్టంపేట, చెల్లాయిపేట, దుగ్నెపల్లి గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఉదయంతో ముగిసాయి. మందమర్రి మండలంలోని పొన్నారంలో గల మాల కాలనీలో బతుకమ్మ సంబురాలు జరుపుతున్నారు. మాల కులస్తులకు దసరా పండగ రోజున సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారమని ఆ సంఘ నాయకులు తెలిపారు. అనంతరం బతుకమ్మలను వాగుల్లో నిమజ్జనం చేశారు.


మందమర్రిరూరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సభ్యత్వ నమోదు

కోటపల్లి: మండలంలోని బోప్పారం, మల్లంపేట గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది. బీజేపీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.